పత్రికాప్రకటన  కాకినాడ, ఏప్రిల్ 30, 2019.

## ప్రభుత్వ పనులకు ఇసుక వినియోగం పై లెక్కలు చూపాలి.

– జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా.

జిల్లాలోని వివిధ ప్రభుత్వ పనులు చేపట్టడానికి సంబంధిత ఏజెన్సీలకు కేటాయించే ఇసుక వినియోగం పై ధృవ పత్రాలు (యు.సి.) సమర్పించవల్సి ఉంటుందని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా స్పష్టం చేసారు. మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో కలక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ పనులకు వివిధ ఏజెన్సీలకు ఇసుక కేటాయించడం జరుగుతుందని, ఈ ఇసుక వినియోగం పై ధృవ పత్రాలు సమర్పించటంతో పాటు వచ్చే నెల రోజులు ఆవశ్యకత ఆధారంగా మాత్రమే తదుపరి కేటాయింపులు జరగాలని కలక్టరు సూచించారు. తుని సర్కిల్‌లో పోలవరం ఇరిగేషన్ ప్రోజక్ట్ పనులకు కాటవరం ఇసుక మేటలు తొలగింపు పాయింట్ నుండి లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుకను కేటాయించాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ చేసిన ప్రతిపాదనను ఈ కమిటీ పరిశీలించి ఇసుక వినియోగ ఆవశ్యకత ఆధారంగా కేటాయింపులు చేయాలని రాజమహేంద్రవరం సబ్ కలక్టరుకు సూచించారు. అదే విధంగా విశాఖపట్నం రాంబెల్లిలోని ఇండియన్ నేవల్ ప్రోజెక్ట్‌కు, విశాఖపట్నం లోని కెసిఎల్ కంపెనీకు వేమగిరి రీచ్ నుండి కేటాయించే ఇసుక విషయంలో కూడా ఇదే పరిస్థితి అనుసరించాలని కలక్టరు సూచించారు. జిల్లాలో 32 ఇసుక రీచ్‌లు ఉన్నాయని వీటిలో మూడు ఇసుక మేటలు తొలగింపు పాయింట్లు, 13 పట్టా భూముల్లో ఇసుక రీచ్‌లు, మరో 9 ఓపెన్ ఇసుక రీచ్‌లు పని చేస్తున్నాయని కలక్టరు తెలిపారు. జిల్లాలో నూతనంగా ప్రతిపాదించిన 15 ఇసుక రీచ్‌లకు మైనింగ్ ప్లాన్ రూపొందించడం మరియు పర్యావరణ అనుమతులు తీసుకోవాలని కలక్టరు సూచిం చారు. జిల్లాలోని సీతానగరం మండలంలో పులగం చలపతిరావు మరో ఐదుగురు పట్టా భూముల్లో ఇసుక రీచ్‌లను, కాటవరం దగ్గర ఏర్పాటు చేసిన ర్యాంపు మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయని , ఈ ర్యాంపును మునికూడలి ర్యాంపు పాయింట్‌కు మార్చాలని వచ్చిన ప్రతిపాదనలు కూడా అనుమతించినట్లు కలక్టరు తెలిపారు. అదే విధంగా కపిలేశ్వరపురం గ్రామంలో శ్రీమతి మేకా సూర్యకుమారికి చెందిన 9.20 ఎకరాల పట్టా భూముల్లో 74.465 క్యూబిక్ మీటర్ల ఇసుక త్రవ్వకాలకు కూడా అనుమతులు ఇస్తున్నట్లు సమావేశం తీర్మానించిందని కలక్టరు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పి విశాల్‌గున్ని, జేసి -2 సిహెచ్.సత్తిబాబు, మైన్స్ డిడి కె.వెంకటరావు, డిటిసి సిరి ఆనంద్, డిపిఓ రమణ, అమలాపురం ఆర్‌డిఓ బివి రమణ, తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ చే జారీ )